ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సముద్ర భద్రత , రక్షణ రంగాల్లో భారత్ , మలేషియా దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

2. వామ పక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు , అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు రాయ్‌పూర్‌లో ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు.

3. భారత్ , యూరప్‌కు తప్పనిసరి భాగస్వామిగా మారిందని గ్రీక్ రక్షణ మంత్రి నికోస్ డెండియాస్ పేర్కొన్నారు.

4. ఐసిసి టి-20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో న్యూజీలాండ్, అఫ్ఘనిస్థాన్ జట్ల మ్యాచ్ జరుగుతోంది.

**REV. DAY PM-MALAYSIA VISIT**

మలేషియా పర్యటలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కౌలాలంపూర్‌లో ఆ దేశ ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రాహీంతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విపత్తు నిర్వహణ , ఆడియో–విజువల్ సహ ఉత్పత్తి, అవినీతి నిరోధం, సెమీకండక్టర్ అభివృద్ధి, భద్రత తదితర రంగాల్లో పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... ఉగ్రవాద నిరోధం, గూఢచారి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం, సముద్ర భద్రత , రక్షణ రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందని తెలిపారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరి స్పష్టంగా

ఉందని, ఇందులో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని , ఉగ్రవాదంపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

**PM--TERROR**

మలేషియాలో తమిళ భాషకు ఉన్న ప్రాధాన్యతతో పాటు సాంస్కృతిక , విద్యా సంబంధాలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈరోజు కుదిరిన ఆడియో –విజువల్ ఒప్పందం ద్వారా, ముఖ్యంగా తమిళ చిత్రాల తో సహా పలు భాషా సినిమాలు, సంగీత మార్పిడికి ఊతం లభిస్తుందని అన్నారు.

**PM-ON-TAMIL-DIASPORA**

ఆసియాన్ కేంద్ర బిందుత్వానికి భారత్ కట్టుబడి ఉందని మోదీ పేర్కొంటూ , ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మలేషియాకు అభినందనలు తెలిపారు. ఆసియాన్ –భారత్ వస్తు వాణిజ్య ఒప్పందం సమీక్షను త్వరితగతిన పూర్తిచేయాలని ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి, శాంతి, స్థిరత్వం కోసం భారత్ , మలేషియా కలిసి పనిచేస్తున్నాయని మోదీ తెలిపారు.

NSD

**DAY CHH'GH - AMIT SHAH**

వాపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు రాయ్‌పూర్‌లో రెండు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు , భద్రతా సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సాయంత్రం జరిగే ఛత్తీస్‌గఢ్ @25 దృష్టికోణం మార్పు అనే జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొం టారు. అలాగే, రేపు జగదల్పూర్‌లో జరిగే బస్తర్ పాండుమ్ ఉత్సవం ముగింపు కార్యక్రమంలో అమిత్ షా పాల్గొంటారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం అమిత్ షా నిన్న సాయంత్రం రాయ్‌పూర్‌కు చేరుకున్నారు.

NSD

## GOYAL-INDIA US PC

భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం నిష్పక్షపాతంగా , సమానత్వంతో, సమతుల్యంగా ఉందని , ఇది భారతీయ రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ ఒప్పదం వివరాలను వెల్లడిస్తూ మంత్రి... మన దేశంలో ఉత్పత్తి అవుతున్న మొక్కజొన్న , గోధుమలు, బియ్యం, చక్కెర, సోయాబీన్, పౌల్ట్రీ ఉత్పత్తుల సుంకాలకు మినహాయింపు ఇచ్చార ని, ఈ ఉత్పత్తులపై ఎటువంటి టారిఫ్ రాయితీలు ఉండవని తెలిపారు. గతంలో భారత ఎగుమతులపై ఉన్న 50 శాతం పరస్పర సుంకాన్ని ఈ ఒప్పందం ద్వారా 18 శాతానికి తగ్గించినట్లు మంత్రి తెలిపారు. అమెరికా మార్కెట్‌లో భారతీయ మసాలా దినుసులు, టీ, కాఫీ, జీడిపప్పు, నట్స్, అవకాడో, అరటి, మామిడి, కివీ, బొప్పాయి వంటి ఉత్పత్తులపై ఎటువంటి సుంకా లు ఉం డవని తెలిపారు. ఈ ఒప్పందం ఎగుమతులను ప్రోత్సహించడమే కాకుండా , ఉపాధి కల్పనకు , వికసిత్ భారత్ 2047 దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి సహాయపడుతుందన్నారు.

**బైట్ ... పియూష్ గోయల్**

NSD

**INDIA-EU FORUM**

భారత్, యూరప్‌కు తప్పనిసరి భాగస్వామిగా మారిందని గ్రీక్ రక్షణ మంత్రి నికోస్ డెండియాస్ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌కు , ముఖ్యంగా గ్రీస్‌కు భారత్ వ్యూహాత్మకంగా , ఆర్థికంగా పెరుగుతున్న ప్రాధాన్యతను గురించి ఆయన వివరించారు. ఇండియా– **EU** ఫోరం 2026లో మాట్లాడిన డెండియాస్, యూరప్‌లో భారత్‌పై అభిప్రాయాలు ప్రస్తుతం గణనీయంగా మారాయని చెప్పారు. ఈయూ–భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందా నికి గ్రీక్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని, వాణిజ్యం, భద్రత, సాంకేతికత, భౌగోళిక , రాజకీయ రంగాల్లో భారత్ – ఈయూ సహకారం బలోపేతం అవుతాయన్నారు.

NSD

**CBDT- INCOME TAX**

2025 ఆదాయ పన్ను చట్టా నికి సంబంధించిన ప్రతిపాదిత ఆదాయ పన్ను నియమాలు , ఫారమ్ లపై భాగస్వాముల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు CBDT తెలిపింది. గత ఆగస్టులో రాష్ట్రపతి ఆమోదం పొందిన ఆదాయ పన్ను చట్టం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానుంది. తుది నోటిఫికేషన్‌కు ముందుగా , ప్రతిపాదిత ఆదాయ పన్ను నియమాలు , ఫారమ్‌లను అధికారిక వెబ్‌సైట్ లో అప్‌లోడ్ చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. భాషను సరళీకరించడం , న్యాయ వివాదాలను తగ్గించడం, అలాగే పాత నియమాలు , ఫారమ్‌లను గుర్తించడంపై సూచనలు ఇవ్వాలని భాగస్వాములను కోరినట్లు CBDT పేర్కొంది.

NSD

**INS SUDARSHINI-OMAN**

భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ సుదర్శిని , ఒమాన్‌లోని సలాలా పోర్టులో తన తొలి పోర్ట్ కాల్‌ను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా భారత్ –ఒమాన్ మధ్య ఉన్న చారిత్రక సముద్రయాన సంబంధాలను విస్తృతం చేయడంతో పాటు, ఇరు నౌకాదళాల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ పర్యటన ఐఎన్ఎస్ సుదర్శిని చేపట్టిన ప్రతిష్టాత్మక పది నెలల అంతర్ మహాసముద్ర యాత్ర లోకాయన్ –26లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింద ని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఉన్న సముద్ర వారసత్వాన్ని , వసుధైవ కుటుంబకం అనే తత్వాన్ని ప్రదర్శించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**DAY CRICKET - ICC T20 WORLD CUP**

ఐసిసి టి-20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో న్యూజీలాండ్, అఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య జరుగుతున్న నాలుగో మ్యాచ్‌లో కడపటి వార్తలు అందే సమయానికి అ ఫ్ఘనిస్తాన్ జట్టు 17 ఓవర్లలో 150 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. ఇంతకుముందు, టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది.

ఈరోజు ముంబై లో జరిగే మరో మ్యాచ్ లో ఇంగ్లాండ్ – నేపాల్ జట్లు తలపడ తాయి. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరిగే మ్యాచ్ లో శ్రీలంక – ఐర్లాండ్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**MUMBAI-ILLEGAL IMMIGRATION**

నకిలీ గుర్తింపు పత్రాలను ఉపయోగించి ముంబైలో అక్రమంగా నివసిస్తున్న నలుగురు బంగ్లాదేశ్ పౌరులను ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. అక్రమ వలసలపై పెద్ద ఎత్తున చేపట్టిన దాడుల్లో భాగంగా మలాద్ ఈస్ట్‌లోని పఠాన్‌వాడీ ప్రాంతంలో వీరిని అరెస్ట్ చేశారు. ఈనెల 2, 4, 6 తేదీల్లో పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.

NSD

**SANT::KAVITA DP-II 08.02.2026**
**REV. DAY PM-MALAYSIA VISIT**

Prime Minister Narendra Modi today held bilateral talks with Malaysian Prime Minister Anwar Ibrahim in Kuala Lumpur.

During the talks, several MoUs were exchanged including cooperation in disaster management, audiovisual co-production, combating and preventing corruption, semiconductor development, and security.

Prime Minister Modi said the cooperation between the two sides will expand in counter-terrorism, intelligence sharing, maritime security, and defence.

He also said India’s stance on terrorism is clear that there can be no double standards and no compromise on terrorism.

Prime Minister Modi also said that the two countries' cooperation is growing in energy, infrastructure, manufacturing, and the digital economy.

He said collaboration will also deepen in artificial intelligence, semiconductors, health, and food security.

The Prime Minister said India and Malaysia share a special bond as maritime neighbours and highlighted the strong people-to-people links and the presence of the Indian diaspora in Malaysia.

The Prime Minister highlighted cultural and educational ties, including the Tamil language in Malaysia. He said the audiovisual agreement signed

today will promote film and music exchanges, especially Tamil films. He also mentioned initiatives for youth, including university exchanges, skill development, and startup programs.

Prime Minister Modi said India is committed to ASEAN centrality and congratulated Malaysia on its chairmanship of ASEAN. He added that both countries agreed to complete the review of the ASEAN-India Trade in Goods Agreement (AITIGA) at the earliest.

He said the Indo-Pacific region is emerging as an engine of growth and that India and Malaysia are working together for development, peace, and stability in the region.

**<>DURGESH/ KUALA LUMPUR/ MAIL/ 0956 HRS**

**SANT::KAVITA DP-I 08.02.2026**

**DAY CHH'GH - AMIT SHAH**

The Union Home and Cooperation Minister, Amit Shah, is holding two high-level meetings in Raipur today to review security arrangements and development projects in Left Wing Extremism-affected areas of Chhattisgarh. Senior officials of the Central and State Governments, along with representatives of security agencies, are participating in these meetings. Later this evening, the Union Home Minister will attend the National Conclave titled "Chhattisgarh @25: Shifting the Lens" in Raipur as the Chief Guest. Meanwhile, Mr Shah will be present at the closing ceremony of the Bastar Pandum Festival, scheduled to be held in Jagdalpur tomorrow. Mr Shah arrived in Raipur yesterday evening on a three-day visit to Chhattisgarh.

**<>VIKALP SHUKLA/ RAIPUR/ MAIL/ 1105 HRS**

**SUDHIR MP-I 08.02.2026**

**GOYAL-INDIA US PC**

Commerce and Industry Minister Piyush Goyal said that the India-US interim trade agreement is fair, equitable and balanced, and ensures complete protection of farmers' interests. He said agricultural and dairy products adequately produced in India, including maize, wheat, rice, sugar, soybean and poultry, have been kept outside tariff concessions. The Minister added that the agreement aims to promote exports, generate employment and advance India's journey towards Viksit Bharat 2047.

Briefing the media on the India-US Joint Statement in New Delhi yesterday, Mr Goyal said that the earlier 50 per cent reciprocal tariff has now been reduced to 18 per cent for Indian exports under the agreement. He pointed out that India now enjoys lower tariff rates compared to its neighbouring countries, including China, Pakistan, Bangladesh and Vietnam. Mr Goyal highlighted that the deal safeguards the agriculture and dairy sectors, while several agricultural products such as spices, tea, coffee, cashew nuts, chestnuts, avocado, banana, mango, kiwi and papaya will attract zero duty in the United States. He added that the trade agreement has been welcomed across all sectors of the country.

**BYTE – PIYUSH GOYAL**

The Commerce and Industry Minister said the government aims to raise India-US bilateral trade to 45 lakh crore rupees in the coming years. He said new opportunities have opened up for investors following the agreement and urged them to take advantage of them. He added that MSMEs, artisans, weavers and youth engaged in export-oriented sectors will be among the key beneficiaries.

**BYTE – PIYUSH GOYAL**

**CB/SAKLEN/BHANU/ROHAN/0622 HRS**

**SUDHIR MP-II 08.02.2026**

**INDIA-EU FORUM**

Greek Defence Minister Nikos Dendias has said India has become an indispensable partner for Europe, underlining the growing strategic and economic importance of India for the European Union and Greece in particular. Speaking at the India-EU Forum 2026, Dendias said that perceptions in Europe about India had evolved significantly over time. He said, now India is necessary-to-have. Highlighting economic cooperation, the Greek minister expressed strong support for the Free Trade Agreement (FTA) between the European Union and India, saying it would deliver substantial benefits. The inaugural India-EU Forum concluded in New Delhi yesterday after two days of wide-ranging discussions on strengthening cooperation between India and the European Union across trade, security, technology and geopolitical domains.

<><>**SANYUKTA/ANI/0637 HRS**

**SUDHIR DP-I 08.02.2026**

**CBDT- INCOME TAX**

The Central Board of Direct Taxes (CBDT) has invited suggestions from stakeholders on proposed Income-tax Rules and Forms related to the Income Tax Act, 2025. The Income-tax Act, which received the assent of the President in August last year, will come into force from the 1st of April this year. The Ministry of Finance informed that ahead of the final notification, the proposed Income Tax Rules and Forms have been uploaded on the official website, incometaxindia.gov.in. Inputs have been sought on simplification of language, reduction of litigation, lowering of compliance burden, and identification of redundant or obsolete rules and forms.

**<><>PRIYA/NITIKA/1143HRS**

**SANT DP-II 08-02-26**

**DAY CRICKET - ICC T20 WORLD CUP**

In Men's cricket, Afghanistan were ------- for ------ in ------ overs against New Zealand in the fourth match of the T20 World Cup at the MA Chidambaram Stadium today, when reports last came in.

Earlier, Afghanistan won the toss and elected to bat first .

In another fixtures today, England will face Nepal at the Wankhede Stadium, Mumbai at 03.00 pm, While Sri Lanka will be up against Ireland at the R.Premadasa Stadium, Colombo. The match will start at 07.00 pm.
<>**JPG/IANS/1115HRs**

**SANT::KAVITA DP-I 08.02.2026**

**MUMBAI-ILLEGAL IMMIGRATION**

In a major crackdown on illegal immigration, Mumbai Police have arrested four Bangladeshi nationals for residing unlawfully in the city using forged identity documents. Police officials today said the arrests were made following a series of coordinated operations carried out in Malad East's Pathanwadi area. According to the police, the operation was initiated after an Anti-Terrorism Cell (ATC) officer attached to Kurar Police Station received specific intelligence inputs about Bangladeshi nationals living illegally in the area and sustaining themselves using fake identities. Acting on the information, the Police conducted joint raids on 2nd, 4th and 6th

February.

During the raids, four suspects were detained from different locations in Pathanwadi. Upon sustained interrogation, they admitted to being Bangladeshi citizens who had entered India without valid travel or immigration documents. A preliminary investigation led to the recovery of several documents linked to their Bangladeshi nationality.

Police further confirmed that deportation proceedings to Bangladesh have been initiated, and efforts are underway to obtain a Restriction Order from the concerned authorities to ensure their lawful removal from the country.

**<>ANKITA APTE/ MUMBAI/ MAIL/ 1120 HRS**